## గోపాలకృష్ణ గోఖలే జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన పెద్దినేని.



**బయ్యారం/,మే 9.(జర్నలిస్ట్ వార్త)**
బయ్యారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వరావు స్వాతంత్ర్య సమరయోధుడు గోపాలకృష్ణ గోఖలే జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు.ఈ సందర్బంగా పెద్దినేని మాట్లాడుతూగొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు,పరోపకారి అయిన గోపాల్ కృష్ణ గోఖలే జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించినట్లు తెలిపారు.దేశ సేవలో ఆయన అంకితభావంతో గడిపిన జీవితం దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుందన్నారు.భారత స్వయం పరిపాలన,సామాజిక సంస్కరణల కోసం అవిశ్రాంతంగా ప్రచారం చేసిన గోపాలకృష్ణ గోఖలే జయంతి సందర్బంగా వారిని స్మరించుకుంటున్నామన్నారు.

## మానసిక దివ్యాంగులతో వేడుకలు పంచుకున్న దంపతులు




**మధిర,/ మే 9 (జర్నలిస్ట్ వార్త):** వివాహ వార్షికోత్సవం, పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంగా మార్చుకుని హైదరాబాద్‌కు చెందిన పాలపర్తి సుధాకర్‌జయ దంపతులు మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం మధిరలోని మదర్ థెరిస్సా సేవాసదనంలో మానసిక దివ్యాంగ పిల్లలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా సేవాసదనం నిర్వాహకులు మాట్లాడుతూ.. సుధాకర్‌జయ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, జయకు ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేశారు. వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే వారి కుమారుడు సిద్ధార్థ మంచి ఆరోగ్యం, జ్ఞానం సంపాదించి ఉన్నత స్థాయికి ఎదగాలని పిల్లల తరఫున ప్రార్థించారు.సేవాసదనం ప్రతినిధి పాలపర్తి ఉషారాణి మాట్లాడుతూ.. తమ సంస్థలోని మానసిక దివ్యాంగ పిల్లలకు ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్న సుధాకర్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబ ఆనందాలను పిల్లలతో పంచుకుంటూ అన్నదానం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

## రాసమల్ల సోమయ్య దశదిన కర్మలకు హాజరైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు.




**బయ్యారం/,మే 9.(జర్నలిస్ట్ వార్త)**బయ్యారం మండలం ఇర్సులాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల నాగేశ్వరావు కుటుంబ సభ్యులను బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకపల్లి సుమన్ రెడ్డి శనివారం పరామర్శించారు.రాసమల్ల సోమయ్య దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సోమయ్య చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సోమయ్య ఏప్రిల్ 30 తేదీన అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే.రాసమల్ల నాగేశ్వరావు కుటుంబ సభ్యులకు కలిసి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నాయిని ఇంద్రారెడ్డి,తిరుమల చంద్రారెడ్డి, పగడాల శ్రీనివాస్,రాసమల్ల అనిల్ యాదవ్,తొట్టి హరీష్ యాదవ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పై ఆడుకుంటుండగా చిన్నారికి పాము కాటు

### అప్రమత్తమైన 108 సిబ్బంది.. ఎంజీఎంకు తరలింపు

**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, మే 8 (జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ గ్రామానికి చెందిన పాక అనుశ్రిక(6) పాము కాటుకు గురైన ఘటన గ్రామంలో ఆందోళన కలిగించింది. శుక్రవారం రాత్రి 9.30 గంటల సమయంలో ఇంటి పైభాగంలో ఆడుకుంటుండగా చిన్నారిని పాము కాటేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈఎంటి సి.హెచ్. దినేష్, పైలట్ కె.సుధాకర్, ఈఆర్‌సీపీ డాక్టర్ వినయ్ సూచనల మేరకు చిన్నారికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని మహాత్మా గాంధీ మెమోరియల్ ఆసుపత్రి కు తరలించారు.సమయానికి స్పందించి చిన్నారిని ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.



# ఉపాధి హామీ కూలీలకు తప్పని ఇబ్బందులు





**బయ్యారం/,మే 9.(జర్నలిస్ట్ వార్త)**బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ శనివారం గట్టుముసలమ్మ దేవస్థానం పరిసర ప్రాంతంలో పని చేస్తున్న ఉపాధి హామీ పని చేస్తున్న కార్మికులను కలిశారు.ఈ సందర్బంగా కార్మికులు తమ ఇబ్బందులను సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు.బయ్యారం నుండి ఉపాధి పని కోసం 8 కిలోమీటర్లు రావడం ఇబ్బందిగా ఉందని,ఈ దూర ప్రయాణం చార్జీలకే సరిపోతుందని, పని చేసే ప్రాంతంలో తాగు నీరు ఇవ్వడం లేదని,అనారోగ్యం పాలైతే విశ్రాంతి తీసుకోవడానికి టెంటు ఏర్పాటు చెయ్యలేదని,ఎవరికైనా వడదెబ్బ తగిలన,అనుకోని ప్రమాదం జరిగితే ఫస్ట్ ఎయిడ్ సౌకర్యం లేదని, రోజు నాలుగు గంటలు పని చేస్తేనే హాజరు పడుతుందన్నారు.వేసవి కాలం కావడంతో ఎండ వేడికి వృద్దులు ఇబ్బంది పడుతున్నారన్నారు.ఉపాధి హామీ పనులు నాలుగు గంటలు కాకుండా మూడు గంటలకి కుదుంచాలని,రోజు వారి వేతనం 300 పై చిలుకు పడాల్సి ఉండగా 200 రూపాయలు వేస్తూ ట్రావెల్ కింద ఇవ్వాల్సిన డబ్బులు కలిపి కొట్టడం లేదని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని పోయి మాకు న్యాయం చేయాలని సర్పంచ్ దృష్టికి తీసుకోచ్చారు.సర్పంచ్ స్పందిస్తూ మీ ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి మీకు న్యాయం జరిగేల చూస్తామని కూలీలకు హామీ ఇచ్చారు.సర్పంచ్ వెంట జిల్లా కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరావు, నందగిరి భద్రయ్య,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,తాటి జనార్ధన్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు నందిపాటి బవాణి, కాసం ఉప్పల్ రెడ్డి, నలబోలు లీలావతి, ఉపాధిహామీ కూలీలు మంజుల,వీరన్న, సంజీవ్, పద్మా,శ్రీనివాస్, రాము,విజయ,బేగం తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సభకు భారీగా తరలిరావాలి

### బీజేపీ మండల అధ్యక్షుడు బైరపాక కుమార్ పిలుపు



**ధర్మసాగర్, /హనుమకొండ బ్యూరోమే 9 (జర్నలిస్ట్ వార్త):**ప్రధాని నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా తెలంగాణకు వస్తున్న నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు బైరపాక కుమార్ పిలుపునిచ్చారు.శనివారం ఆయన మాట్లాడుతూ మే 10న సాయంత్రం 4 గంటలకు జరిగే ప్రధాని సభకు ధర్మసాగర్ మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ శ్రేణులు మరింత చురుగ్గా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గంకిడి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బచ్చు శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## డీఎంఎఫ్‌టీఎఫ్ నిధులతో తాగునీటి పైప్‌లైన్ పనులకు శ్రీకారం





**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, మే 9 (జర్నలిస్ట్ వార్త):**

గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి డీఎంఎఫ్‌టీఎఫ్ నిధులతో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు పనులకు శనివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది.శనివారం ధర్మసాగర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతిఏలియా, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొని కొబ్బరికాయ కొట్టి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో చాలాకాలంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ముందుంటున్నారని పేర్కొన్నారు. డీఎంఎఫ్‌టీఎఫ్ నిధులను ప్రజల అవసరాలకు వినియోగిస్తూ తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కొత్త పైప్‌లైన్ ద్వారా కాలనీల్లో ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని, వేసవి కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కష్టాలు తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విజయ్ గెలుపు నూతన రాజకీయాలకు నాంది

### దళితవాడల్లో సంబరాలు.. విజయ్‌కు మద్దతుగా ర్యాలీలు



**తల్లాడ,/ మే 9 (జర్నలిస్ట్ వార్త):**
తమిళనాడు ముఖ్యమంత్రిగా టీవీకే అధినేత దళపతి విజయ్ విజయం సాధించడం నూతన రాజకీయాలకు నాంది పలికిందని ఎమ్మార్పీఎస్ తొలి ఉద్యమ నాయకుడు నారపోగు ప్రసాద్ బాబు అన్నారు. శనివారం తల్లాడలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుతో విజయ్ అధికారం చేపట్టడం సామాజిక వర్గాల్లో కొత్త ఆశలు నింపిందన్నారు.అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగడమే విజయ్ విజయ రహస్యమని పేర్కొన్నారు. దళితవాడల్లో విజయ్ గెలుపుపై ఆనందోత్సవాలు, ర్యాలీలు నిర్వహించడం ఆయనపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు.తమిళనాడులో విజయ్ సుపరిపాలన అందిస్తారని ధీమా వ్యక్తం చేసిన ప్రసాద్ బాబు.. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా ఇదే తరహా రాజకీయ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ప్రజా సంక్షేమ పాలన మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

## ఆగస్టులో చెరువులకు నీళ్లు

### లిఫ్ట్ పనులతో కుంటలు నింపుతాం -రైతు వారోత్సవాల్లో ఈఈ మంగీలాల్







**వేలేరు/హనుమకొండ బ్యూరో మే 9 (జర్నలిస్టు వార్త):**ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాల సందర్భంగా వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. డీఈ కిషన్‌ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి నీటిపారుదల శాఖ ఈఈ మంగీలాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఈఈ మంగీలాల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో రానున్న ఆగస్టు నెలలో మండలంలోని చెరువులు, కుంటలను లిఫ్ట్ పనుల ద్వారా నీటితో నింపనున్నట్లు తెలిపారు. త్వరలో చెరువులు, కుంటలలోని నల్లమట్టిని తొలగించి రైతులకు అందజేస్తామని చెప్పారు.వేలేరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బిల్లా యాదగిరి మాట్లాడుతూ వేలేరు శివారులోని పుల్లుగుట్ట కుంటలో పైప్‌లైన్ ద్వారా నీటిని నింపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

కార్యక్రమంలో సర్పంచులు అశోక్, మనోజ్, శ్రీనివాస్, రాజు, సమ్మయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత, నీటిపారుదల శాఖ ఏఈలు ముత్తురాం రెడ్డి, శ్రీనివాస్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

